ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
మంగళవారం | 13 | మే | 2025 | పేజీలు: 4



కుల సంఘ భవనాలకు నిధులు మంజూరు చేసిన
ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



# నర్సుల సేవలు మరువలేని

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా

## అదిలాబాదులో ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం

**ఆదిలాబాద్ బ్యూరో మే 12, (ప్రజా జ్యోతి)** రోగుల పట్ల, వారి వృత్తి పట్ల, అంకితభావంతో, నిబద్ధతతో నర్సులు అందించే సేవలు ఎంతో గొప్పవని, నర్సులు చేసే సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. బెస్ట్ ఫ్రెండ్ హెల్ప్, వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవా రం సాయంత్రం స్థానిక రిమ్స్ ఆడిటోరియం లో ఏర్పాటు చేసిన ఇంటర్నేషనల్ నర్సెస్ డే వేడుకలకు జిల్లా కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆ యన జ్యోతి ప్రజ్వలన చేసి కా ర్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకుముందు చిన్నారులు స్వాగతం నృత్యం తో జిల్లా కలెక్టర్ కు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్య క్రమంలో రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, సూపరింటెండెంట్ అశోక్, తది తరులు పాల్గొన్నారు. ఈ సం దర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ జాతీయ నర్సుల దినోత్సవం,జాతీయ





నర్సుల వారం మే 6న ప్రారం భమై మే 12 న ముగుస్తుంద ని, ఇది ఫ్లోరెన్స్ నైటింగేల్ పు ట్టినరోజు (మే 12, 1820 – ఆగ స్టు 13, 1910). ఫ్లోరెన్స్ నైటిం గేల్ ఒక ప్రసిద్ధ ఆంగ్లేయురాలు అని, సామాజిక సంస్కర్త, గ ణాంకవేత్త, ఆధునిక నర్సింగ్ వ్యవస్థాపకురాలు, క్రిమియన్ యుద్ధంలో గాయపడిన సైనికు లను జాగ్రత్తగా చూసుకుంటూ ఆమె ప్రసిద్ధి చెందిందన్నారు. రాత్రిపూట తిరిగే అలవాటు కా రణంగా నైటింగేల్‌ను “ ది లేడీ విత్ ది లాంప్ “ అని పిలిచే వా రని ఆన్నారు. నర్సుల సేవలు మరువలేనివని, రోగులు వారి వృత్తి పట్ల,వారి అంకితభావం , నిబద్ధతతో అందించే సేవలు ఎంతో గొప్పవని కొని యాడా రు. అంతర్జాతీయ నర్సుల ది నోత్సవం 2025 థీమ్ ప్రతి సం వత్సరం, అంతర్జాతీయ నర్సు ల దినోత్సవం ఒక నిర్దిష్ట ఇతి వృత్తాన్ని హైలైట్ చేస్తుంది. 20 25 అంతర్జాతీయ నర్సుల ది నోత్సవం యొక్క థీమ్ ‘మన నర్సులు, మన భవిష్యత్తు అని అన్నారు. నర్సుల పట్ల శ్రద్ధ వ హించడం, ఆర్థిక వ్యవస్థలను బలపరుస్తుంది అని పేర్కొన్నా రు.’ ఈ థీమ్ నర్సుల ఆరో గ్యం, శ్రేయస్సుపై దృష్టి పెడు తుందని అన్నారు. మొత్తం ఆ రోగ్య సంరక్షణ వ్యవస్థకు మద్ద తు ఇవ్వడంలో ఆరోగ్యకరమై న నర్సింగ్ వర్క్‌ఫోర్స్ యొక్క కీలక పాత్రను పోషిస్తుందని తెలిపారు.



ప్రజల భూ సమస్యలను పరిష్కరించడమే

## గ్రామ రెవెన్యూ సదస్సుల లక్ష్యం

### కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి , మే12 (ప్రజాజ్యోతి).** నిర్మల్ జిల్లా కుంటాల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో కలెక్టర్ అభిలాష అభినవ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. కుంటాల మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి మండలంలోని అన్ని గ్రామాల్లో ఇప్పటికే నిర్వహించిన సదస్సులు నేటితో ముగిశాయని పేర్కొన్నారు. భూ సమస్యలపై ఇప్పటికీ దరఖాస్తులు చేయలేకపోయిన ప్రజలు మళ్ళీ నిర్వహించే గ్రామ రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో బైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, తహసీల్దార్ కమల్ సింగ్, ఇతర రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### ప్రజావాణిలో 107 దరఖాస్తు లు

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో మే 12, (ప్రజా జ్యోతి)** ప్రజావాణి లో వచ్చిన దరఖా స్తులను సత్వరమే పరిష్కరిం చాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వ హించిన ప్రజావాణి లో 107 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యా దుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీఓ వినోద్ కుమార్ లకు విన్నవి స్తూ అర్జీలు సమర్పించారు. కాగా, భు సమస్యలు, పెన్షన్, ఇందిరమ్మ ఇళ్లు, విద్య, వై ద్యం, వ్యవసాయం, విద్యుత్, డిడబ్లుఓ, తదితర శాఖలకు సంబంధించి అర్జీలను స్వీకరిం చి ఎప్పటి కప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను స త్వరమే పరిష్కరించాలని కలె క్టర్ అధికారులను ఆదేశించా రు. ప్రజావాణి లో వివిధ శాఖ ల జిల్లా అధికారులు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొ న్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలకు పరిష్కారం

### కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే 12 ,( ప్రజాజ్యోతి ). భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు దోహదపడతాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. కుంటాల మండలంలోని అంబుగాం గ్రామంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజలతో ముఖాముఖి మాట్లాడి, వారి భూసమస్యలు తెలుసుకున్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూభారతి చట్టం ద్వారా భూ రికార్డుల్లో తప్పులన్నీ సరిచేసి, భూమిపై యజమానులకు పూర్తి హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కుంటాల మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. పేరు, విస్తీర్ణం లోపాలు, వారసత్వ హక్కులు, సర్వే నంబర్ల లోపాలు, హద్దుల వివాదాలు, భూసేకరణ సమస్యలపై ప్రజల దరఖాస్తులు స్వీకరించామని అన్నారు. దరఖాస్తులకు రశీదులు ఇవ్వాలని అధికారులకు సూచించారు. హెల్ప్ డెస్క్, త్రాగునీరు వంటి సదుపాయాలను స్వయంగా పరిశీలించి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. గ్రామస్తులు తమ



సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, కలెక్టర్ వెంటనే స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పంచాయతీ కార్యదర్శి లేనందున ఇబ్బందులు ఎదురవుతోందని గ్రామస్తులు చెప్పగా, రేపటిలోగా కార్యదర్శిని నియమిస్తామని తెలిపారు. రెవెన్యూ సదస్సుకు ఎక్కువ మంది ప్రజలు హాజర కావడం పట్ల కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు. గ్రామస్తులను అభినందించారు. ఈ సదస్సులో బైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, తహసీల్దార్ కమల్ సింగ్, రెవెన్యూ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



# గిరిజనుల సమస్యలు సత్వర పరిష్కారంకు చర్యలు

**ఐటిడిఏ ఏఓ దామోదర స్వామి**

**ఆదిలాబాద్ బ్యూరో మే 12, (ప్రజా జ్యోతి)** గిరిజన ప్రజల సమస్యల పరి ష్కారానికి త్వరితగతిన చర్య లు చేపట్టాలని ఐటీడీఏ ఏ ఓ దామోదర్ స్వామి అధికారుల కు సూచించారు . సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ ఛాంబర్ లో నిర్వహించిన ప్ర జావాణిలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్య ల అర్జీలను స్వీకరించారు. ఉ ట్నూర్ మండలం పాఖిర్ గుట్ట గ్రామానికి చెందిన కవిత తన కు ఏదైనా ఉద్యోగం కలిపించా లని, లక్షేట్టిపేట్ మండలం లక్షె ట్టిపేట గ్రామానికి చెందిన ఆ త్రం అంజలి తనకు వైద్య నిమి త్తం కొరకు ఆర్థిక సహాయం క ల్పించాలని, బేలా మండలం పిటగాం గ్రామానికి చెందిన శే షబాయ్ తనకు బోర్ వెల్ మంజూరు ఇప్పించాలని కోరా రు. పింఛన్,ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా,స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసా య, రెవెన్యూ శాఖలకు సంబం ధించిన సమస్యలు పరిష్కరిం చాలని ప్రజలు దరఖాస్తులు స మర్పించారు. సమస్యల పరి ష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఏ వో సంబంధి త శాఖల అధికారులను ఆదే శించారు. ఈ ప్రజావాణిలో మే నేజర్ శ్యామల, జేడీఎం నాగ భూషణం , అధికారులు, సి బ్బంది తదితరులు పాల్గొన్నా రు.



# చెత్త సేకరణ దుకాణంలో అగ్నిప్రమాదం

**ఖానాపూర్ మే 12 (ప్రజా జ్యోతి)** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణం లో గల చెత్త సేకరణ దుకాణంలో సోమవారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం జరిగింది సమాచారం అందుకున్న అగ్ని మాపక కేంద్రం నుంచి ఫైర్ ఇంజన్ వచ్చి మంటలను ఆర్పి వేశాయి దుకాణం యజమాని గుగ్గిల శంకర్ ప్రమాదం గురించి ఆరా తీయగా మధ్యాహ్నం భోజనానికి వెళ్లి తిరిగి వచ్చేసరికి మంటలు చెలరేగాయని సుమారు లక్ష రూపాయల వరకు నష్టం జరిగిందని ఆవేదనతో తెలిపారు

# ఆర్జి దారుల ఆకలి తీర్చేందుకే వారం వారం బొజ్జన్న బువ్వ కార్యక్రమం



**ఖానాపూర్ మే 12 (ప్రజా జ్యోతి)** ఖానాపూర్ నియోజకవర్గం లోని ఉట్నూర్ ఐటిడిఏ గిరిజన ప్రధాన కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే ఆర్థిదారుల కోసం బొజ్జన్న బువ్వ పథకం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఎమ్మెల్యేగా గెలవక మునుపే కార్యక్రమాన్ని గత 4 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు గిరిజన ప్రాంతాలైన వివిధ గ్రామాల నుంచి ఎక్కువ శాతం ఆదివాసులు తమ సమస్యల సాధన కోసం ప్రతి సోమవారం ఐటీడీఏ ప్రధాన కార్యాలయంలో పిఓ నిర్వహిస్తున్న ప్రజావాణిలో పాల్గొంటారు ఈ సందర్భంగా వారి ఆకలి తీర్చేందుకు బొజ్జన్న బువ్వ పథకం ద్వారా చక్కటి భోజనంతోపాటు చల్లని నీటిని అందిస్తున్నట్లు తెలిపారు బొజ్జన్న బువ్వ కార్యక్రమం ప్రతివారం సుధీర ప్రాంతాల నుంచి వచ్చే తమకు ఎంతో మేలు కలుగుతుందని ఆదివాసులతోపాటు ఇతర అర్జిదారులు సంతోషం వ్యక్తం చేశారు

# ప్రజా సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలి

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**

**ప్రజల రక్షణ, భద్రతకై 24 గంట లు బాధ్యతాయుతంగా పని చే సే వ్యవస్థ పోలీస్ వ్యవస్థ**

**సరైన సమయంలో న్యాయం జరిగినప్పుడు బాధితులకు లబ్ధి చేకూరుతుంది**

**సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయం నందు గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ**

**దాదాపు 30 సమస్యలను జి ల్లా ఎస్పీకి తెలియజేసిన ఫి ర్యాదుదారులు**

**సమస్యలను విన్న వెంటనే సం బంధిత అధికారులకు ఫోన్ ద్వారా సూచనలు**



**ఆదిలాబాద్ బ్యూరో మే 12, (ప్రజా జ్యోతి)** ప్రజా సమస్యలను ఎంత త్వర గా పరిష్కరించాలని జిల్లా ఎ స్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదేశించారు. ప్రజల రక్షణ భ ద్రతకై 24 గంటలు బాధ్యతా యుతంగా పనిచేసే వ్యవస్థ పోలీస్ వ్యవస్థ అని, సరైన స మయంలో న్యాయం జరిగిన ప్పుడు బాధితులకు లబ్ధి చే కూరుతుందని ఆయన వ్యా ఖ్యానించారు. సోమవారం స్థానిక పోలీస్ ముఖ్య కార్యాల యం లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు ముఖ్య అధికారిని జిల్లా నలు మూలల నుండి ఫిర్యాదుదారు లు కలిసి సమస్యలను తెలి యజేశారు. దాదాపు 30 మం ది ఫిర్యాదుదారులు ఫిర్యాదు లను సమర్పించగా అందులో కుటుంబ కలహాలు, కుటుంబ సమస్యలు, భార్యాభర్తల సమ స్యలు, పలు కేసుల సమస్య లను విన్న జిల్లా ఎస్పీ సంబం ధిత పోలీసు అధికారులకు ఫో న్ ద్వారా ఆదేశాలను ఇచ్చి ఫి ర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. సమాజంలో 24 గంటలు ప్రజల రక్షణ భద్రతకై పనిచేసే ఏకైక వ్యవస్థ జిల్లా పో లీసు వ్యవస్థ అని తెలియజే స్తూ ఎలాంటి అత్యవసర సమ యంలోనైనా డయల్ 100 ను సంప్రదించాలని సూచించారు. జిల్లా ప్రజలు అసాంఘిక కార్య కలాపాలను జరుగుతున్న స మాచారం ఏదైనా మెసేజ్ యు వర్ ఎస్పీ కార్యక్రమంలో భాగం గా 8712659973 అనే నెంబ ర్ కి సమాచారాన్ని అందించవ చ్చుని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉం చ బడతాయని తెలిపారు. వ చ్చిన ఫిర్యాదుదారులలో పోలీ సు వ్యవస్థ పరిధి దాటి ఉన్న ఆస్తి తగాదాలు, భూమి తగా దాలు పంచాయితీలు ఉన్నవా టికి చట్ట ప్రకారం ఉన్న నిబం ధనలకు లోబడి నడుచుకోవా లని సూచించారు. పోలీస్ స్టే షన్ స్థాయిలో పరిష్కరించబ డే ఏ ఫిర్యాదు నైనా వెంటనే స్వీకరించి పరిష్కరించి ప్రజల కు సరైన సమయంలో న్యా యాన్ని అందించి లబ్ధి చేకూ ర్చాలని సూచించారు. ఈ కా ర్యక్రమంలో సిసి కొండ రాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధి కారిని జైస్వాల్ కవిత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ ఆవరణలో మోటార్ బిగింపు

**దాత మునిగెల శివయ్య ఆర్థిక సహాయం**

**ఆలయ అభివృద్ధికి మరింత మంది దాతలు ముందుకు రావాలి**

**అభినందించిన ఆలయ కమిటీ**



**బోథ్, మే 12 (ప్రజా జ్యోతి)** సోనాల మండల కేంద్రంలోని శ్రీ రాజ రాజేశ్వర దేవస్థానం ఆలయ ఆవరణలో దాత మునిగెల శివయ్య సహకారంతో సోమవారం మోటార్ బిగించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు తెలుపుతూ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో నీటి మోటరు లేక భక్తులు అవస్థలు ఎదుర్కొన్నట్లు తెలిపారు. మోటర్ బిగింపుకు దాదాపుగా 29 వేల వరకు వ్యయం అవుతున్నట్లు పేర్కొన్నారు. దీంతో విషయం తెలుసుకున్న శివయ్య తన పెద్ద మనసుతో భక్తుల బాధలను అర్థం చేసుకొని సుమారు 20వేల రూపాయలను ఆలయ మోటర్ బిగింపుకు విరాళంగా ఇచ్చారు. మిగతా డబ్బులను ఆలయ ఉండి నుండి తీసుకొని నూతన మోటర్ ను కొనుగోలు చేసి బిగించినట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో ఇలా ముందుకు వచ్చి ఆర్థిక సహకారాన్ని అందించడం చాలా గొప్ప విషయమని పలువురు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ముఖ్యంగా ఆ భగవంతుని ఆశీస్సులు ఆ కుటుంబం పై ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా బుద్ధ పూర్ణిమ

**బోథ్, మే 12 (ప్రజా జ్యోతి)** విశ్వజ్ఞాన సంపన్నుడు.. సకల జీవరాశుల ప్రేమికుడు, ఈ ప్రపంచంలో స్వేచ్ఛా స్వతంత్రం సమానత్వం శాంతి అహింసా ప్రేమ కరుణ శీలం గుణాల ప్రభోధకుడు సిద్ధార్ధ గౌతముడు. 2569వ బుద్ధ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ బౌద్ధ మహాసభ సంఘ మండల అధ్యక్షులు అమృత రావు పాటిల్ మాట్లాడుతూ బుద్ధుని జననం వైశాఖ పూర్ణిమ రోజు జరిగినట్టు తెలిపారు. అలాగే బుద్ధునికి జ్ఞానోదయం వైశాఖ పూర్ణిమ రోజున జరుగడం బుద్ధుని మహాపరినిర్యాణ మరణంకూడా వైశాఖ పూర్ణిమ రోజు జరుగడం యాదృచ్ఛికంగా జరిగినది అయిన బుద్ధుని జీవితంలో ఈ సంఘటనల వల్ల వైశాఖ పౌర్ణమికి చాలా ప్రాముఖ్యత ప్రాధాన్యత నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మునేశ్వర్ సోమన్న మహార్ సంఘం అధ్యక్షుడు భీంరావు పాటిల్ అంబేద్కర్ సంఘ ప్రధాన కార్యదర్శి శేఖర్ భహుజన సంఘ నాయకులు పంచాక్షరి మహేష్ సంగపాల్ తదితరులు పాల్గొన్నారు.

# హై ఓల్టేజితో గృహొపకరణాలు దగ్ధం

**అధికారుల నిర్లక్ష్యం వల్లనే అ ని కలేక్టర్ కు పిర్యాదు**

**ఆదిలాబాద్ బ్యూరో మే 12, (ప్రజా జ్యోతి)** ఒక్కసారిగా ఒక్కసారిగా హై వోల్టేజ్ తో గృహొపకరణాలు దగ్ధమైన ఘటన ఒకటి జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. అ ధికారుల నిర్లక్ష్యం వల్లే తమ గృహపకరణాలు హై వోల్టేజి తో దగ్దమయ్యాయని బాధి తుడు కలెక్టర్ రాజర్షి షా కు ఫి ర్యాదు చేశారు. జిల్లా కేంద్రం లోని భుక్తాపూర్ కాలనీలో వి ద్యుత్ స్థంభము నుండి అధిక ఓల్టేజ్ రావడం వలన ఇంట్లో టీవీ, కూలర్, ఫ్రిడ్జ్, ఫ్యాన్లు, గృహపకరణాలు, చార్జర్లు, సె టప్ బాక్స్ లు అన్ని హై వోల్టేజ్ వలన కాలిపోవడం జరిగిందని భుక్తాపూర్ కాలనీకి చెందిన తా డే స్వాతి జిల్లా కలెక్టర్ కి ఫిర్యా దు చేశారు. గత సంవత్సరం కూడా హై వోల్టేజ్ వలన కాలనీ కి చెందిన సుమారు 15 నుండి 20 ఇళ్లలో ఏసీలు, టీవీలో, గృ హపకరణాలు అన్ని డ్యామేజ్ కావడం జరిగిందని, వీటిపై ప లు మార్లు విద్యుత్ అధికారు లకు ఫిర్యాదు చేసిన కూడా ఎ లక్ట్రి సిటీ అధికారుల ఎలాంటి చర్యలు తీసుకోలేదని కలెక్టర్ కి వివరించారు. తమకు న్యా యం చేయాలని కోరారు.





# హనుమాన్ చాలిస్ పఠనంతో మారుమ్రోగిన మర్లపల్లి

## ఆంజనేయ విగ్రహానికి పంచా మృతాలతో అభిషేకం



**బోథ్ మే 12, (ప్రజా జ్యోతి)** బోథ్ మండలంలోని మర్లపల్లి గ్రామం హనుమాన్ చాలీసా పఠణంతో మారు మ్రోగింది. భక్తిశ్రద్ధలతో హనుమాన్ భక్తు లు, గ్రామస్తుల సామూహిక హనుమాన్ చాలీసా పఠణం చేశారు. 108 సార్లు సోమవా రం సాయంత్రం ప్రారంభమైన సామూహిక హనుమాన్ చా లీసా ఫఠనం మంగళవారం ఉదయం నాలుగు గంటలకు ముగిసింది.అదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని మర్లపల్లి గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో 108 సా మూహిక పారాయణము తో సోమవారం రాత్రి ప్రారంభమైన సామూహిక పారాయణం తో మారుమోగిన మర్లపల్లి గ్రా మం. హనుమాన్ స్వాములు, గ్రామస్తులు, చిన్నా, పెద్ద తేడా లేకుండా అందరూ ఈ సామూ హిక హనుమాన్ చాలీసా పా రాయణంలో పాల్గొని పునీతు లయ్యారు. గురుస్వాములు హనుమాన్ చాలిసా పారాయ ణం కు ముందు ఆంజనేయ స్వామిని పరి శుభ్రమైన గంగా జలంతో పరిశుభ్రం చేసి,పంచా మృతంతో అభిషేకం చేయించి, హనుమాన్ చాలిసా పఠనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భం గా గ్రామంలోని ప్రతి ఒక్క ఒక కుటుంబం నుంచి ఒకరు వచ్చి ఒక కొబ్బరికాయ, తమల పా కుని ఆంజనేయ స్వామికి అ ర్పించి ఒక వంద ఎనిమిది కొ బ్బరికాయలను ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద పగలగొట్టి 108 సార్లు సామూహిక హను మాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గురు స్వాములు గంగాధర్, కంటేశ్వర్, దేవేందర్, జగన్, ఇతర స్వాములు గ్రామంలోని చిన్న పెద్ద తేడా లేకుండా అంద రూ ఈ సామూహిక హనుమా న్ చాలిసా పారాయణంలో పాల్గొన్నారు.



## ఖిరిడి ఎస్టి వాడ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

### జిల్లా అడిషనల్ కలెక్టర్‌కి ప్రజా సంఘాల నాయకులతో కలిసి వినతి పత్రం

**కొమరం భీం జిల్లా ప్రతినిధి మే 12 ప్రజా జ్యోతి** కొమరం భీం జిల్లా కేంద్రంలోని వాంకిడి మండలం ఖీరిడి గ్రామంలో ఎస్టి వాడ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించి వాడ అభివృద్ధికి అధికారులు కృషి చేయాలని కోరారు సందర్భంగా గ్రామస్తులతో కలిసి ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఎస్టి వాడ ఏర్పడి సంవత్సరాలు గడిచినా ఆ వాడలలో మురికి కలువ,సీసీ రోడ్లు లేక గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు వర్షాకాలం వస్తె మోకాళ్ళ లోతులో నీళ్లలో నడుస్తూ పనులు చేస్తునట్టువంటి పరిస్థితి పిల్లులు పాఠశాలకు వెళ్ళాలంటే బురదను దాటి వెళ్లాల్సిన పరిస్థితి జిల్లా అధికారులు స్పందించి ఎస్టి వాడ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించి వాడ అభివృద్ధి కొరకు సహకరించాలని కోరారు కార్యక్రమంలో డివైఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు గెడం టికానంద్, గొడిసెల కార్తీక్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ టిఎజిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోట శ్రీనివాస్ మరియు గ్రామస్తులు నానివేణి లక్ష్మి అదే విమల భాయ్ మోహర్లె తరాబాయి అదే లక్ష్మి, సండే కమల భాయ్ నాగోస్ లక్ష్మి సెండే తార బాయి సెండే దేవి రామ గుండం చంద్రకళ మొహర్లె శంకర్ వసకే కలాబాయి గురునూలే భారతి. ముహర్లె కమ్మ లాభాయి తదితరులు పాల్గొన్నారు



## విద్యా రంగం అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

**లక్ష్మణ చాంద, మే 12 (ప్రజా జ్యోతి)** విద్యా రంగం అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని నిర్మల్ కాంగ్రెస్ పార్టీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్ అన్నారు. సోమవారం రోజున స్థానిక కేజీబీవీ పాఠశాలలో అభివృద్ధి పనులను ప్రారంభించారు. డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు ప్రత్యేక చొరవతో కేజీబీవీ పాఠశాలకు 5 లక్షల రూపాయలతో డైనింగ్ షెడ్డు, టాయిలెట్స్ నిర్మాణానికి హెచ్డిఎఫ్ నిధులు 3 లక్షల 70 వేల రూపాయలు సీసీ రోడ్డు నిర్మాణానికి 9 లక్షల రూపాయలు నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. ఎస్ డి ఎఫ్ నిధులను మంజూరు చేసి సహకరించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు వడ్నాల రాజేశ్వర్,మాజీ జడ్పిటిసి ఓస రాజేశ్వర్, మాజీ సర్పంచ్ బిట్లింగు నారాయణ, సిరిపురం నాగేష్, సుంకరి సురేష్, గంగయ్య, వినేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## తలమద్రి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో ఎవరు చేరలేదు

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షుడు నారాయణ రెడ్డి



**ఆదిలాబాద్ బ్యూరో మే 12, (ప్రజా జ్యోతి)** ఇచ్చోడ మండలం తలమద్రి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ కి చెందిన కార్యకర్తలు గాని, నా యకులు గాని బిఆర్ ఎస్ పార్టీ లో ఎవరు చేరలేదని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కళ్లెం నారాయణరెడ్డి స్పష్టం చేశారు. సోమ వారం స్థానిక పార్టీ కార్యాలయం లో ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల స మావేశంలో మాట్లాడుతూ బి ఆర్ఎస్ పార్టీ నాయకులు వారి పార్టీలో వారే చేరి కాంగ్రెస్ పార్టీ నుండి చేరినట్లు గొప్పలు చె ప్పుకుంటున్నారని, మునిగి పోయే నావా లాంటి దైన బి ఆ ర్ఎస్ పార్టీలో చేరాల్సిన కర్మ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఏ మాత్రం పట్టలేదని అన్నారు. ఆదివారం ఇచ్చోడ మండలం తలమద్రి గ్రామం లో బోథ్ ఎ మ్మెల్యే అనిల్ జాదవ్ బిఆర్ ఎస్ పార్టీ జాయినింగ్ కార్యక్ర మం నిర్వహించారు. అందులో మాజి సర్పంచ్ నాగోరావు,ఉప సర్పంచ్ ఆడేళ్ళు, కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీ లో చే రారు అని వార్త రాయడం జరి గిందని, సదరు వ్యక్తులు కాంగ్రె స్ పార్టీ వారు కాదని, వారికి ఎ లాంటి పార్టీ సభ్యత్వం కూడా లేదని, మాజీ ఉప సర్పంచ్ ఆడేళ్ళు గత మూడేళ్ళ క్రితం ఫోక్సో కేసు కావడం వలన బీ ఆర్ఎస్ పార్టీ సభ్యత్వం, ఉప సర్పంచ్ పదవీ కోల్పోయారని, వారి ని మళ్ళి పార్టీ లో చేర్చు కుని కాంగ్రెస్ పార్టీ వారు అని అబద్దం ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చోడ మండల అధ్యక్షులు కళ్లెం నారాయణ రెడ్డి తో పాటు మాజీ వైస్ ఎం పీపీ జలైజాకు, బోథ్ నియోజక వర్గ మైనార్టీ చైర్మన్ ముస్తఫా బోథ్ నియోజకవర్గం ఎస్సీ సెల్ చైర్మన్ కొత్తూరు లక్ష్మణ్, అక్క పెల్లి లక్ష్మణ్, ఇచ్చోడ మండల్ మైనార్టీ చైర్మన్ రషీద్, మాజీ ఉపసర్పంచ్ అజీమ్ సుల్తాన్, ఇచ్చోడ మండల్ ఎస్సీ సెల్ చై ర్మన్ పట్ల గోవర్ధన్, సీనియర్ నాయకులు మునేశ్వర్ కొటేష్, అక్క పెల్లి లక్ష్మన్న, షేక్ సాదిక్, ఆశన్న, వెంకట్ రమణారెడ్డి, షే క్ వహీద్, లక్ష్మణ్, దూదిరాం, జాదో మాధవ్ తదితరులు పా ల్గొన్నారు.



## భైంసాలో పి. జి. కళాశాల ఏర్పాటుకు కృషి

### ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రచా ర పోస్టర్ల ఆవిష్కరణ

**ఆదిలాబాద్ బ్యూరో మే 12, (ప్రజా జ్యోతి)** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా భైంసా పట్టణం లో త్వరలో పి. జి. కళాశాల ఏర్పాటు కు కృషి చేస్తానని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నా రు. సోమవారం భైంసా లోని ఎమ్మెల్యే నివాసం లో గోపాల్ రావ్ పటేల్ ప్రభుత్వ డిగ్రీ కళా శాల, ముధోల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ ల కోసం ప్రచార పోస్టర్లను విడుదల చే శారు. ఈ సందర్భంగా అయన మాట్లాడారు. ప్రైవేట్ కు ధీటు గా ప్రభుత్వ అధ్యాపకులు అ డ్మిషన్ ల కై ప్రచారాన్ని చేపట్ట డంఅభినందనీయమన్నారు.జిపి ఎల్. డిగ్రీ కళాశాల అభివృ ద్ధి కి కేంద్రం ఉష పథకం కింద ఐదు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగింద న్నారు. గ్రామీణ ప్రాంతాల నుం డి విద్యార్థులు వస్తారని, మ ధ్యాహ్న భోజనం ఏర్పాటు చే సేలా ప్రభుత్వ దృష్టికి తీసుకు వస్తానన్నారు. కళాశాల ప్రిన్సి పల్ బుచ్చయ్య, అధ్యాపకులు విద్యాభివృద్ధిపై దృష్టి సారించ డం అభినందనీయమన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు మాట్లాడుతూ ప్రచారానికి సంబంధించిన వివ రాలు వెల్లడించారు. కళాశాల లో కోర్సులు, సౌకర్యాల విష యమై చెప్పారు. విద్యార్థులు డిగ్రీ అడ్మిషన్ కై దోస్త్ ద్వారా ఆన్ లైన్ లో నమోదు చేసుకో వాలన్నారు. పి హెచ్ డి, ఎం. ఫీల్ చేసిన అధ్యాపకులు ఉ న్నారని, కళాశాలలో డిజిటల్ లైబ్రరీ సైతం ఉందని, ఈ అవ కాశాన్ని విద్యార్థులు వినియో గించుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ నగేష్‌తో పాటు పలువురు పాల్గొన్నా రు.



## గౌతమ బుద్ధుడి మార్గం అనుసరణీయం

### గజానంద్ నాయక్

**నార్నూర్ మే 12(ప్రజా జ్యోతి)** తథాగత గౌతమ బుద్ధుడి మార్గమే నేటి తరానికి అనుసరణీయమని లిసర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ అన్నారు. బుద్ధ పౌర్ణమి సందర్భంగా స్థానిక బుద్ద విహార్ లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. బుద్ధ వందన స్వీకరించారు. శాంతి సందేశాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన గొప్ప తాత్వికూడని అన్నారు. కార్యక్రమంలో కాంబ్లే బాలాజీ కాంతారావు దుర్గే, దుర్గే గుణవంత్ రావ్, కేశవ్ దుర్గే, అనిల్ దుర్గే, సురేందర్ కొలట్కార్, భీంరావ్, చరణ్ తదితరులున్నారు.

## కుల సంఘ భవనాలకు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



లక్ష్మణ చాంద, మే 12 (ప్రజా జ్యోతి) మండల కేంద్రం లోని రాచాపూర్ ముదిరాజ్ సంఘ భవనానికి 5 లక్షలు నర్సాపూర్ డబ్ల్యూ గ్రామంలోని యాదవ సంఘ భవనానికి 5 లక్షలు లక్ష్మణ చాంద గ్రామం లోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ కు 5 లక్షల రూపాయల నిధులను ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మంజూరు చేసినట్లు మాజీ మండల అధ్యక్షులు బీజేపీ నాయకులు అడ్వల రమేష్, మండల అధ్యక్షులు గాండ్ల చిన్నయ్య తెలిపారు. సోమవారం రోజున ఎమ్మెల్యే తన నివాసంలో కుల సంఘం సభ్యులకు నిధుల మంజూరి పత్రాన్ని అందజేశారు. నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు సంఘం సభ్యులు బిజెపి మండల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు ముత్యంరెడ్డి, పోశెట్టి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# వృథాగా పోతున్న మిషన్ భగీరథ నీరు

**వాంకిడి, మే 12( ప్రజా జ్యోతి)** మిషన్ భగీరథ నీటి అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. ప్రతిరోజు ఎక్కడో చోట మిషన్ భగీరథ నీరు వృథాగా వెళు తుంది.సోమవారం వాంకిడి మండలం లోని ఖమన పద్దవాగు దగ్గర లో పట్టగూడ సమీపంలో లో వృధాగా పోతున్నయి గ్రామస్తులు తెలిపారు ప్రధాన రహదారి పక్కన మిషన్ భగీరథ నీరు గంటల తరబడివృధగా పోతున్న పట్టిచుకోనే నాథుడే లేకపోయే ఎయిర్ వాల్ దగ్గర నీరు వృథా కావడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని లింబాగుడా సమీపంలో తదితర గ్రామాలకు గత 6 నెలలుగా మిషన్ భగీరథ నీరు ఖమన (తెలీ వాడ) లో సరఫరా కాక పంచాయతీ ప్రజలు బోరుబావులపై ప్రజలు ఆధారపడి నీటిని అరకొరగా పట్టుకొని వాడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మిషన్ భగీరథ నీటి లీకేజీని అరికట్టాలని గ్రామాలకు చెందిన ప్రజ కురుతున్నారు.



# బుద్ధుని శాంతి మార్గమే మానవాళికి రక్ష

### భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్

**వాంకిడి, మే 12( ప్రజా జ్యోతి)** వాంకిడి మండల కేంద్రంలోని బుద్ధుని శాంతి మార్గం ద్వారానే ప్రపంచ మానవాళి రక్షణ జరుగుతుందని భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా అధ్యక్షులు అశోక్ మాహుల్కర్ అన్నారు. సోమవారం వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో నిర్వహించిన 2568వ బుద్ధ జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రపంచ మానవాళికి తథాగత్ భగవాన్ గౌతమ్ బుద్ధుడు అందించిన ప్రజ్ఞ, శిల్,కరుణలాతోపాటు జీవహింస చేయకూడదని సందేశం మానవజాతికి ఎంతో ఉపయోగపడుతుం దని తద్వారా మనిషి మనిషిని గుర్తించి సంస్కరించబడతార ని, అన్నారు. మానవజాతి అంతా సమానమని సమ సమానత్వాన్ని చాటిచెప్పిన తథాగతుడు మానవ సుఖమయ జీవితానికి బాటలు వేశారని వాటిని మనం గ్రహించి ముందుకు సాగాలని ఆయన అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 19 56 అక్టోబర్ 14న భారతదేశంలో బౌద్ధ మతానికి పునర్జీవం పోసారని, ప్రపంచ జ్ఞాని ఆయన అంబేద్కర్ బాటలోనే దళితులంతా నడవాలని భారతీయ బౌద్ధమసభ జిల్లా కోశాధికారి, దుర్గం తిరుపతి అన్నారు. అనంతరం రామ్ నగర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు ధర్మాబాయి, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు జమాల్పురి సుధాకర్, బౌద్ధ ఉపాసకులు పాండు జాడేలు బుద్ధ జయంతిని పురస్కరించుకొని మాట్లాడారు.

### ఘనంగా బుద్ధ జయంతి

వాంకిడి మండలంలో సోమవారం 2568వ బుద్ధ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని జేత్వాన్ బుద్ధ విహార్, అంబేద్కర్ నగర్, కమన, కానార్గాం, లక్ష్మీ నగర్ గ్రామాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాంకిడి మండల భారతీయ బౌద్ధమహా సభ అధ్యక్షులు జయరాం, అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి దుర్గం సునీల్, ఉపాధ్యక్షులు దుర్గం హంసరాజ్, ఎస్ ఎస్ డి ఇంచార్జ్ దుర్గం సందీప్ ,రమాబాయి, మహిళా మండలి అధ్యక్షురాలు గంగుబాయి, బుద్ధ భూమి ట్రస్ట్ చైర్ పర్సన్ సరోజ, నాయకులు రోషన్ ఉప్రే, రామ్టెంకి ప్రతాప్, అరుణ్, రజిత్, మహేష్, జైపాల్, దుర్గం.చింటూ, బల్వంత్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవకులకు,రక్త దాతలకు

# ప్రశంస పత్రాల అందజేత

**వాంకిడి మే 12( ప్రజా జ్యోతి** బుద్ధ జయంతి, అంబేద్కర్ జయంతి లను పురస్కరించుకొని నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న దాతలకు బుద్ధ జయంతి సందర్భంగా సోమవారం బౌద్ధ సంఘ%శీ% నాయకులు ప్రశంశ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సమతా సైనిక దళ్ జిల్లా బాధ్యులు దుర్గం సందీప్, అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి దుర్గం సునీల్ లు మాట్లాడుతూ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన రక్తదాన శిబిరంలో 22 మంది సిద్ధార్థ యువజన మండలి సభ్యులు పాల్గొనగా, అంతకుముందు నిర్వహించిన బౌద్ధ దీక్ష శ్రామినర్ శిబిర్ కార్యక్రమంలో పాల్గొని శ్రామినర్ లు గా దీక్ష తీసుకున్న 32 మందికి బుద్ధ జయంతి సందర్భంగా ప్రశంస పత్రాలను అందజేసినట్లు వారు తెలిపారు. అనంతరం భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మాహుల్కర్ తోపాటు పలువురు అంబేద్కర్ సంఘం నాయకులు మాట్లాడుతూ సమాజ సేవలో



యువత ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సంఘం, భారతీయ బౌద్ధమహా సభ, రమాబాయి మహిళా మండలి, సిద్ధార్థ యువజన సంఘం, అంబేద్కర్ పులే సాహు బుద్ధభూమి ట్రస్ట్ చైర్ పర్సన్ , రిటైర్డ్ సిడిపిఓ సరోజ,ప్రతినిధులు దుర్గం రుక్మిణి, దుర్గం పుష్ప లత, మాజీ ఎంపీపీ ఆర్థిక, నాయకురాలు విత్తబాయి, వసుధాబాయి, కమలా బాయ్ గంగుబాయి తదితరులు పాల్గొన్నారు.



# ఎస్టీ వాడ కష్టాలు వర్ణ తీరం

### అభివృధికి ఆమడ దూరంలో ఎస్టీ కాలని వాసులు

### వర్ష కాలంలో బురాధతో సతమాతం

### డ్రైనేజీలు సిసి రోడ్డు లు లేక నాన్న తంటాలు పడుతున్న కాలని వాసులు

### ప్రభుత్వలు మారిన పాటించుకొనే నాతుడే కరువాయరు అంటూ కిరిడి ఎస్టీ కాలని వాసుల ఆవేదన

**కొమరం భీమ్ జిల్లా ప్రతినిధి మే 12 ప్రజా జ్యోతి** కొమురం భీమ్ ఆసిపాబాద్ జిల్లా వాంకిడి మండలం కిరిడి కాలని వాసులు సోమవారం రోజు జిల్లా కేంద్రానికి చేరుకొని జిల్లా ఆడిషనల్ కలెక్టర్ కి తమ గొడుని వినిపించారు ఎస్టీ కాలని వాసుల అభివృధి కోసం నిధులు కేటాయించాలని ప్రజాసంఘాల అద్వర్యంలో కాలని వాసులు కలిసి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా గ్రామస్తులతో కలిసి ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఎస్టీ వాడ ఏర్పడి సంవత్సరాలు గడిచినా ఆ వాడలలో మురికి కలువ,సీసీ రోడ్లు లేక గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు వర్షాకాలం వస్తె మోకాళ్ళ లోతులో నీళ్లలో నడుస్తూ పనులు చేస్తునట్టువంటి పరిస్థితి పిల్లులు పాఠశాలకు వెళ్ళాలంటే బురదను దాటి వెళ్ళాలి కావున జిల్లా అధికారులు స్పందించి ఎస్టీ వాడ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించి వాడ అభివృద్ధి కొరకు సహకరించాలని కోరారు కార్యక్రమంలో డివైఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు గెడం టికానంద్ గొడిసెల కార్తీక్ కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ టిఎజిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోట శ్రీనివాస్ మరియు గ్రామ మహిళలు నానివేణి లక్ష్మి అదే విమల భాయ్ మోహర్లె తరాబాయి, అదే లక్ష్మి, సండే కమల భాయ్ నాగోస్ లక్ష్మి సెండే తార బాయి సెందే దేవి రామ గుండం చంద్రకళ మొహర్లె శంకర్ వసకే కలాబాయి గురునూలే భారతి ముహర్లె కమ్మ లాభాయి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు

### కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే12 (ప్రజాజ్యోతి)** ప్రభుత్వ భూముల ఆక్రమణలపై కఠినంగా వ్యవహరించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే సంబంధిత వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.





# అక్రమ ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

**ప్రజాజ్యోతి మే 12(చెన్నూరు)** రాత్రి వేళల్లో అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు మైనింగ్ ఎస్ఆర్వో నగావత్ నరేష్ నాయక్ పేర్కొన్నారు. కిష్టంపేట గ్రామానికి చెందిన ఓ కాంగ్రెస్ నాయకుడు గుట్టు చప్పుడు కాకుండా సుద్దాల వాగు నుండి తరలిస్తున్న ఇసుక ట్రాక్టరుతో పాటు సుబ్బరాం పల్లి వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఓ బీఆర్ఎస్ నాయకుడికి చెందిన రెండు ట్రాక్టర్లను పట్టుకున్నామని ఆయన తెలిపారు. ట్రాక్టర్లు పట్టుకునే సమయంలో అడ్డుకునే ప్రయత్నం చేసిన ఆన్లైన్ ట్రాక్టర్ యూనియన్ సభ్యులపై కిష్టంపేట కాంగ్రెస్ నేత దాడికి సైతం యత్నించాడని, అక్రమంగా ఇసుక తరలించడమే కాకుండా అడ్డువచ్చిన వారిపై దాడికి యత్నించడం సమంజసం కాదని, అనుమతులు లేకుండా అక్రమ ఇసుక దందా నిర్వహించేవారు ఎంతవారైనా ఉపేక్షించబోమని, పట్టుకున్న ట్రాక్టర్లను చెన్నూరు పోలీసులకు అప్పగించినట్లు నరేష్ తెలిపారు.

# పైపు లైన్లకు మరమ్మత్తులు

**ప్రజాజ్యోతి మే 12(చెన్నూరు)** చెన్నూరు మున్సిపాలిటీ పరిధిలో గోదావరి రోడ్డున లీక్ అవుతున్న పైపు లైన్లకు మరమ్మత్తులు నిర్వహించినట్లు చెన్నూరు మున్సిపల్ కమీషనర్ మురళీకృష్ణ తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో మిషన్ భగీరథ పథకంలో భాగంగా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ముందు చూపు లేకుండా పైపు లైన్లు వేశారని, మున్సిపాలిటీలో చేసిన అభివృద్ధి పనుల్లో భాగంగా లీకులు ఏర్పడగా, గత కొద్ది రోజులు మున్సిపాలిటీలోని పలు వార్డులకు నీటి సరఫరా నిలిచిపోయిందని, ఇట్టి మరమ్మత్తులతో మున్సిపాలిటీలోని ప్రతీ వార్డులో నీటి సమస్య అనేదే ఉండదని, వేసవికాల నేపథ్యంలో ప్రతీ ఇంటికి త్రాగునీరు అందించడమే లక్ష్యంగా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. పట్టణంలో ఎక్కడైనా నీటి సమస్య ఉంటే వెంటనే వార్డు ఆఫీసరుకు సమాచారం అందించి, తమకు సహకరించి, మున్సిపాలిటీ అభివృద్ధికి పట్టణ ప్రజలు సహకరించాలని కమీషనర్ మురళీకృష్ణ కోరారు.

